# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 04 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 62 | పేజీలు 08 | వెల : 6/-


## కులవివక్షకు స్వస్తి పలకాలి



### జైళ్లలో ఖైదీలందరినీ సమానంగా చూడాలి

### కులం ఆధారంగా పనుల కేటాయింపు అమానవీయం

### రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ:** జైళ్లలో కుల ఆధారిత వివక్షను భారత సర్వోన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. ఆ వివక్షకు ముగింపు పలకాలని సుప్రీంకోర్టు తెలిపింది. ఖైదీలందరినీ సమానంగా చూడాలని వివరించింది. పలు రాష్ట్రాల జైలు మాన్యువల్స్‌లో వివక్షతో కూడిన నిబంధనలను తక్షణమే సవరించాలని ఓ తీర్పులో న్యాయస్థానం ఆదేశించింది. జైళ్లలో ఖైదీలను వారి కులంతో సంబంధం లేకుండా సమానంగా చూడాలనీ, కులం

మిగతా 8లో..

## రెండు రైతు సంక్షేమ పథకాలకు రూ.లక్ష కోట్లు




# దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా రా!

- ఇద్దరం మూసీ పరీవాహక ప్రాంతాలకు వెళ్దాం
- శెభాష్ రేవంత్ అంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాస్తా : ఈటల





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీ పరీవాహక ప్రాంతంలో ఇళ్లు కూల గొడుతున్న చోటకు సెక్యూరిటీ లేకుండా రావాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. శెభాష్ రేవంత్ రెడ్డి అని బాధితులు అంటే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. బహిరంగంగా క్షమాపణలు చెప్పడంతో పాటు ముక్కు నేలకు రాస్తానన్నారు. కంటోన్మెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఈటల మాట్లాడుతూ

మిగతా 8లో..



## ఈ సీజన్ నుంచే

### ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు 7వేల కేంద్రాలు

### సన్నాల పేరిట గోల్‌మాల్ జరగకుండా అధికారులు చూడాలి

### రైతులను మోసం చేస్తే క్రిమినల్ కేసులు

### బ్యాంకు గ్యారంటీ తీసుకున్నాకే మిల్లర్లకు ధాన్యం

### జనవరి నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ

### సీఎం రేవంత్‌రెడ్డి

# రూ.500 బోనస్..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఈ ఏడాది రాష్ట్రంలో వరి సాగులో 58 శాతం సన్న రకాలు పండించారని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.500 ప్రోత్సాహకంతో వచ్చే ఏడాది నుంచి సన్నాల సాగు, దిగుబడి మరింత పెరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. క్రమంగా రాష్ట్రంలో వంద శాతం సన్న వడ్లు పండించే రోజులు వస్తాయన్నారు. దొడ్డు వడ్లకు మార్కెట్లో డిమాండ్ లేదని, ఎఫ్‌సీఐ వద్ద కూడా భారీగా దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయని చెప్పారు. అందుకే సన్న రకాల సాగును రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఈ సీజన్ నుంచే సన్నాలకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. గత సీజన్‌లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు ఇచ్చామని, ఈసారి 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 7 వేలకుపైగా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పటికే గుర్తించిన కేంద్రాలు కాకుండా ఇంకా ఎక్కడైనా అవసరమని కలెక్టర్లు భావిస్తే ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో ఈ వానాకాలంలో 66.73 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసిందని చెప్పారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వటం ఇదే మొదటిసారి కావటంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి తప్పులు జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. సన్న వడ్ల సేకరణకు వేర్వేరు కొనుగోలు కేంద్రాలు గానీ, లేదా కేంద్రాల్లో వేర్వేరు కాంటాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న రకాలను ధ్రువీకరించే యంత్రాలు, సిబ్బందిని అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. వాటి సేకరణలో అప్రమత్తంగా లేకపోతే గోల్‌మాల్ జరిగే ప్రమాదముంటుందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ప్రతి కేంద్రానికి ఒక నెంబరు కేటాయించాలని, అక్కడ కొన్న వడ్ల సంచులపైన ఆ నెంబరు తప్పకుండా వేయాలన్నారు. దీంతో ఏదైనా తప్పు జరిగితే ఎక్కడ జరిగిందో సులభంగా తెలుసుకునే వీలుంటుందన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టడి చేయాలని అదేశించారు. తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను మోసం చేసే వారిని సహించవద్దని, అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. రైతులు ఎక్కడ కూడా దోపిడీకి గురికాకూడదని, వారి నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును జిల్లా కలెక్టర్లు బాధ్యతగా స్వీకరించాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో సరిపడే సంఖ్యలో గోనె సంచులు, టార్పాలిన్లు, మాయిశ్చర్ మిషన్లు, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి గంటకోసారి కొనుగోలు కేంద్రాలకు వాతావరణ శాఖ సూచనలను చేరవేయాలని, దానికి అనుగుణంగా ధాన్యం తడవకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి రోజూ కలెక్టర్లు తమ జిల్లాలో కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షించాలని, ఉదయం కేంద్రాలకు వెళ్లి పరిశీలించాలని సీఎం ఆదేశించారు. పాత పది జిల్లాలకు నియమించిన ప్రత్యేకాధికారులు ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. సమస్యలుంటే ఏ రోజుకారోజు పరిష్కరించాలని, పౌర సరఫరాల విభాగంలో 24/7 కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. వచ్చే జనవరి నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈసారి దిగుబడి వచ్చే 146 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో ట్రేడర్లు, మిల్లర్లు, కొనేది, రైతులు తమ అవసరాలకు ఉంచుకునే

మిగతా 8లో..

## పేదల ఇళ్ల జోలికొస్తే

# సర్కారు కూలుతుంది..

### బుల్డోజర్లు దింపితే బీజేపీ చూస్తూ ఊరుకోదు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



పేదవాడి ఇంటిపై గడ్డపార వేస్తే రాష్ట్ర ప్రభుత్వం కూలిపోక తప్పదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తేల్చి చెప్పారు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లపై బుల్డోజర్లు దింపితే బీజేపీ చూస్తూ ఊరుకోదని ప్రకటించారు. పేదలపై ప్రతాపం చూపిస్తే ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో తమ సర్కారే వస్తుందంటూ ఎన్నికల ముందు ఊదరగొట్టిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్.. ఇప్పుడు ఎక్కడకు వెళ్లారని నిలదీశారు. వేలాది ఇళ్ల కూల్చివేతపై ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ సుందరకీరణ పేరిట చేపట్టిన అనాలోచిత చర్యలను అడుగడుగునా అడ్డుకుంటామని, పేదలకు అండగా తమ కార్యాచరణ ఉంటుందని వెల్లడించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్‌లోని 70శాతం డ్రైనేజీ నీరు మూసీలో చేరుతోందని, ఆ సమస్యను పరిష్కరించకుండా మూసీ సుందరీకరణ చేపట్టి ఏం ప్రయోజనమని నిలదీశారు. "హైడ్రా అంటే రేవంత్.. రేవంత్ అంటేనే హైడ్రా. ఆయన ఆలోచనల నుంచి వచ్చిన ఒక సంస్థ హైడ్రా. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఒక అధికారి మాత్రమే. అనేక చెరువుల్లో బడా బాబులు, రియల్ ఎస్టేట్ కంపెనీలు, వ్యాపారవేత్తల ఫాంహౌసలు ఉన్నాయి. ముందు వాటిపై హైడ్రా ప్రతాపం చూపాలి. దమ్ముంటే అక్రమంగా నిర్మించిన ఒవైసీ ఫాతిమా కాలేజీని కూల్చండి. ఫాతిమా కాలేజీ కూల్చివేత వాయిదాకు విద్యాసంవత్సరాన్ని హైడ్రా కారణంగా చెబుతోంది.

మిగతా 8లో..

# సమంత.. క్షమించు





మంత్రి కొండా సురేఖ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్న వేళ.. ఆమె ఓ మెట్టు దిగొచ్చారు. అక్కినేని, సమంత కుటుంబానికి బాధించడం తన ఉద్దేశం కాదని ఆమె అన్నారు. ఈ మేరకు సమంత ఎక్స్ పోస్ట్‌కు మంత్రి రిప్లై ఇచ్చారు. సినీ రంగంలో సమంత ఎదిగిన తీరు తనకు ఆదర్శమన్నారు. మహిళా నాయకుల పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణి ప్రశ్నించాలన్నదే నా ఉద్దేశం. మీ మనోభావాలు దెబ్బ తీయాలని కాదు. స్వశక్తితో మీరు ఎదిగిన తీరు నాకు ఆదర్శం. మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యలను ఉప సంహరించుకుంటున్నా. క్షమించండి' అంటూ సమంతకు ఎక్స్‌లో రీపోస్ట్ చేశారు.

TIMES OF VARTHA (04-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/4/2024 6:23 AM Page 2



## మల్లేష్ కు అండగా టీం పంచముఖి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై, చికిత్స పొందుతున్న పట్టణంలోని శాంతి నగర్‌కు చెందిన సునార్కర్ మల్లేష్ కు టీం పంచముఖి సభ్యులు అండగా నిలిచారు. పట్టణ వాస్తవ్యులు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉంటున్న టీం పంచముఖీ సభ్యుడు శరత్ రెడ్డి మల్లేష్ కు, అతని కుటుంబానికి ఆపన్న హస్తం అందించగా, టీ పంచముఖి సభ్యులు గురువారం మల్లేష్ నివాసంలో అతనికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కృష్ణ చైతన్య ఆచార్యులు మాట్లాడుతూ గతంలో మల్లేష్ కు వీల్ చైర్ అందించినట్లు గుర్తు చేశారు. మల్లేష్ కోలుకునేంతవరకు తమ సంస్థ సహకారం ఉంటుందని, బాధిత కుటుంబానికి భరోసా నిచ్చారు. సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవతో కొనసాగుతున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జనగాం గ్రామంలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సహకారంతో నిధులు మంజూరు అవడంతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఎస్సీ కమ్యూనిటీ హాల్ కమిటీ సభ్యులు కొబ్బరి కాయలు కొట్టి ముఖద్వారం ఏర్పాటు చేశారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,నిధులు మంజూరు చేయడంతో ఈరోజు పనులు ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఇట్టి కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తిచేసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హాజరై కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తారు అని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రవి,ఎస్సీ కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు గొందిగల్ల యాదయ్య,ఉపాధ్యక్షులు గడ్డం అంజయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,గడ్డం పెంటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య,గడ్డం వెంకయ్య,కమిటీ సభ్యులు,గడ్డం రవి,చుక్క శంకరయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క సైదులు,చుక్క ఎల్లయ్య,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు

- ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ కేటాయించాలి : సీఎం రేవంత్ రెడ్డి
- సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరు కౌంటర్ , కాంటాలు ఏర్పాటు
- కొనుగోలు సమస్యలు తెలిపేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి చేయాలి
- ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం





**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియ పై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి , ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్, లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు , కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సిరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాల పై ఆ సిరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాల పై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని, దీనికి రెవెన్యూ కార్యదర్శులను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే లా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు లో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర బార్డర్ల వద్ద పోలీసులు అప్రమత్తం కావాలని, ఇతర జిల్లాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలన్నారు. తాళ్ళు,తరుగు అంశం లో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీఎంఓ అధికారుల సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు. 11,062 టీచర్ల భర్త కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద 25,239 మందిని ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మాది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అక్టోబర్ 9 సాయంత్రం 4 గంటలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయాలని అన్నారు. దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దినిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్ల కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి వార్త పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించి సమస్య సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు వంటి సామాగ్రి సిద్ధం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో దొడ్డు బియ్యం సన్న బియ్యం కొనుగోలుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని, ఒక్క నిమిషం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సన్న రకం ధాన్యం వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతు, విస్తీర్ణంలో సాగుచేసిన సన్న రకం, వచ్చిన దిగుబడి మొదలగు వివరాలను ధృవీకరించాలని అన్నారు.రవాణా కాంట్రాక్ట్ ప్రకారం వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్యూల్ కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఈఓ వి.రాజేశ్వర్, డిఎంఓ వెంకటేశ్వర్లు, డీఆర్డిఓ మదన్మోహన్ రాజు, లీగల్ మెట్రాలాజీ విజయ్ కుమార్, డిహెచ్ఓ జి.మరియన్న, లతో కలిసి పాల్గొన్నారు.

## డీఎస్సీలో జిల్లా ర్యాంకర్‌కు పోచారం అభినందనలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని బండా గల్లి కాలానికి చెందిన అబ్దుల్ ఖాదర్ కుమార్తె సమీరా డీఎస్సీ 2024 లో జిల్లా స్థాయిలో 3 వ రాంక్ సాధించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గురువారం వారి స్వగృహంలో శాలువా తో సన్మానించి అభినందించారు .జిల్లా స్థాయి లో రాంక్ సాధించడం గొప్ప విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు అంజి రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ నార్ల రవీందర్ గుప్త, అక్బర్ భాయ్, మట్ట సాయిలు, సయ్యద్ ఇలియాస్ అలీ, ఇబ్రహీం పేట్ మాజీ వార్డ్ సభ్యులు మొహమ్మద్ సమద్, తదితరులు, పాల్గొన్నారు.



## సంతోషిమాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**

బాన్సువాడ పట్టణంలోని శ్రీ శ్రీ సంతోషిమాత ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున శ్రీ శైలపుత్రి మాత అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శ్యామ్ రావ్ కులకర్ణి, జపాల పాండురంగ శర్మ, సావేల పురుషోత్తమ శర్మ ల అర్చకత్వంలో సంతోషిమాత బుక్ స్టోర్ యజమాని సంతోష్ దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక ఫల పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన లు, పుష్పఅభిషేకం, నూతన వస్త్రం, ధూపదీప నైవేద్యం ,హారతి అనంతరం లలిత సహస్రనామ పారాయణం,తీర్థప్రసాదాలవితరణ గావించారు. మధ్యాన్నం భక్తులకు బెజగం శంకర్ గురుస్వామి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప సేవ సమితి మరియు సంతోషిమాత సేవ సమితి కార్యవర్గ సభ్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ కనక దుర్గాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలోని శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున శ్రీ శైలపుత్రి మాత అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు మఠం సంగమేశ్వరప్ప , జపాల పాండురంగ శర్మ, అర్చకత్వంలో శ్రీ కనక దుర్గాదేవి ఆలయ కమిటీ సంతోషిమాత బుక్ స్టోర్ ప్రతినిధుల బృంద దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక ఫల పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన లు, పుష్పఅభిషేకం, నూతన వస్త్రం, ధూప,దీప, నైవేద్యం ,హారతి అనంతరం లలిత సహస్రనామ పారాయణం, తీర్థప్రసాదాలవితరణ గావించారు. మధ్యాన్నం ప్రముఖ వ్యాపారవేత రుద్రాంగి అశోక్ గుప్తాదంపతుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో శ్రీ కనక దుర్గాదేవి ఆలయ కమిటీ ధర్మకర్త పోచారం ప్రేమాల శంబు రెడ్డి దంపతులతో పాటు ప్రతినిధులు ,అమ్మ స్వాములు, భవాని మాల ధరించిన స్వాములు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీవిద్యా జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకున్న పోచారం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అమ్మవారు శ్రీ స్వర్ణకవచలంకృత దుర్గా దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు,ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ పూజ కార్యక్రమంలో పోచారం శంభు రెడ్డి , బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 04-10-2024
3

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. స్వచ్ఛతా హి సేవ 2024, స్వభావ స్వచ్ఛతా, సంస్కార స్వచ్ఛతా కార్యక్రమాల ముగింపు వేడుకల్లో భాగంగా బుధవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ విభాగంలోని పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా పారిశుద్ధ్య పనులు నిర్వహణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఆయన ప్రశంసించారు. అందరి ఆరోగ్య బాధ్యతలను పారిశుద్ధ్య కార్మికులే మోస్తున్నారని, ప్రజలు నడిచే దేవుళ్లు అని కొనియాడారు. పరిశుభ్రతకు మన వంతు సహకారం అందిస్తేనే వారి కష్టాన్ని కొంతైనా తగ్గించిన వారమవుతామన్నారు. అక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా, నిర్దేశించిన ప్రదేశంలో చెత్త ఉంచాలని, అలాగే ఇళ్లలోని చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని సూచించారు. ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలోచన చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వి.శ్యాంసుందర్, హెల్త్ అసిస్టెంట్ ఎంఎ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు జహీర్, ఈ వసంత్, ఎన్ రాజ్ కుమార్, ఇన్చార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏనుగు రఘురాం, పర్యావరణ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, డాటా ప్రాసెసింగ్ అధికారి బొల్లు శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ వర్కర్ చిప్పకుర్తి రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోట దుర్గమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

### స్వాములకు మాలాధారణ చేసిన దండి సుదర్శన స్వామిజీ



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ పట్టణంలో ని కోట దుర్గమ్మ ఆలయంలో గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయం బాన్సువాడ దండి పీఠాధిపతి దండి సుదర్శన స్వామిజీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఆలయ అర్చకులు కులకర్ణి అరుణ్ అర్చకత్వంలో కోట దుర్గమ్మ అమ్మవారిని ప్రత్యేక నగలతో అందంగా అలంకరించారు. మొదటిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి గా దర్శనమిచ్చారు. అనంతరం భవాని మాల స్వాములు సుమారు 80 మంది స్వాములకు మాలాధారణ గావించారు. ఈనాటి ప్రత్యేకత ఏమనగా 3 సంవత్సరాల వయస్సు గల ఒక బాలుడు ఈ నవరాత్రి ఉత్సవాలలో 3వ సారి మాలాధారణ చేయడం విశేషం.మధ్యాన్నం భక్తులకు అన్నదాత ధాత్రి సువర్ణ వారి కుమారులు సాయి విజయ్, సాయి విక్రమ్ వారు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త బాధి గ్రామంలో తాపీ మేస్త్రీల సమావేశం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ మండలం కొత్త బాత్ గ్రామంలో తాపీ మేస్త్రీల సమావేశం జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు పాల్గొని తాపీ మేస్త్రీల గురించి మాట్లాడటం జరిగింది. తాపీ మేస్త్రీలు మరియు నిర్మాణ రంగాల కార్మికులు లేబర్ కార్డు మన యూనియన్ ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి డెలివరీ, మ్యారేజ్ బెనిఫిట్స్ వర్తిస్తాయని సహజ మరణం కు ప్రమాదవశాత్తు మరణాలకు కార్మిక శాఖ ద్వారా ఆర్థిక సహాయం అందుతుంది అని ఆయన తెలిపారు. మన యూనియన్ అనేక పోరాటాలు చేయడం మూలంగా భవన నిర్మాణ రంగాల కార్మికులకు వెల్ఫేర్ బోర్డును సాధించామని ఆయన పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డు ను ప్రైవేటుఇన్సూరెన్స్ కంపెనీ కి కట్టబెట్టే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సాయిలు, శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం**

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు నాగారం ఎస్ఐ ఐలయ్య,మండల కేంద్రంలో సైబార్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్ఐ ఐలయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటియమ్ కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించ వద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత



ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు కానిస్టేబుల్ శ్రీనివాస్ హొంగార్డ్ లింగయ్య, వీరు నాయక్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ,చారి, నాగార్జున ప్రజలు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఆరు గ్యారెంటీలు అమలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేస్తుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ తెలిపారు. పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ఆయన మహాలక్ష్మి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరు ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుద్దాల జనార్ధన్, మెప్మా ఆర్పి సరోజ లు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల రాష్ట్రస్థాయి కోర్ కమిటీ

### సమావేశంలో పాల్గొన్న కాదేపురం గంగారం..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల రాష్ట్ర స్థాయి కోర్ కమిటీ సమావేశం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి నగర్ ఆదాబ్ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగింది.. ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్ ఆధ్వర్యంలో, అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్ ఉపాధ్యక్షులు గంగారాం,మేకల మల్లేష్, గుండ్ల కుమారస్వామి తదితరులు హాజరయ్యారు..

## ఈదురు గాలులతో వరి పంట నేలమట్టం

### పంట చేతికి వచ్చే పరిస్థితి లేదంటూ లబోదిబోఅంటున్న రైతులు



**టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతురాజు వెంకన్న)**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం భారీ వర్షం కురిసింది.భారీ ఈదురు గాలులతో పలువురి రైతుల పొలాలు నేలకొరిగాయి. తుంగతుర్తి గ్రామానికి చెందిన తడకమళ్ళ సైదులు, భయ్యా వెంకన్న కి చెందిన దాదాపు 6 ఎకరాలు వరి పంట నేలమట్టం అయింది. ఒక ఎకరానికి 25 వేల నుంచి 30,000 పెట్టుబడి పెట్టి మూడు నెలల కష్టమంతా నేలపాలు అవ్వడంతో, మనోవేదనకు గురి అవుతున్నామనిఅన్నారు.ప్రభుత్వం స్పందించి తమ పంట నష్టపోయినందుకు పరిహారం చెల్లించవలసిందిగా రైతులు వేడుకుంటున్నారు.ప్రభుత్వం స్పందించాలని లేకుంటే ఆత్మహత్య శరణ్యం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రారంభమైన శరన్నవరాత్రి వేడుకలు

### 9 రోజులు 10రూపాలలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణం,మండలంలోని పలు వార్డుల్లో,గ్రామాల్లో గురువారం శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా అమ్మవారి విగ్రహాలను నెలకొల్పి,పూజలు ప్రారంభించారు.దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు అమ్మవారికి పూజలు నిర్వహించడం జరుగుతుంది.అమ్మవారు తొమ్మిది రోజులలో పది రూపాలతో భక్తులకు దర్శనమిస్తారు.మొదటిరోజు స్వర్ణ కవచ అలంకృత కనకదుర్గ అమ్మవారిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారి మండపాలను నిర్వహకులు శోభాయ సుందరంగా అలకరించి, విద్యుద్దీపాలతో మండపాలను ఆకట్టుకునేలా ముస్తాబు చేశారు.పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన సమీపంలో దసరా ఉత్సవాల సందర్భంగా గురువారం నవరాత్రి మొదటి రోజు దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ , పూజ కార్యక్రమంలో ఏరియా జిఎం జి దేవేందర్ దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు గోవర్ధనగిరి అనంతచార్యులు ఏరియా జిఎం దంపతులకు శుభాశీస్సులు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుర్గ మాత ఆశీస్సులు ఎల్లవేళలా సింగరేణి ఉద్యోగులు , వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. గత 55 సంవత్సరాలుగా దేవి నవరాత్రుల ను సింగరేణి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తునామని,భక్తులందరూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకొని,అమ్మవారి కృపకు పాత్రులు కావలన్నారు.అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ, సంస్థ లక్ష్యాలతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ, ప్రగతిపథంలో నడిపి,సంస్థ అభివృద్ధికి



పాటు పడాలన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఒకటవ జోన్, పోస్ట్ ఆఫీస్ ఏరియాలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

# సార్వజనిక్ ఉత్సవాల్లో డీజేలు వాడొద్దు : ఏసిపి

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

శబ్ద కాలుష్యానికి కారణం అవుతున్న డీజేలపై నిషేధం విధిస్తున్నట్లు బోధన్ ఏసిపి శ్రీనివాస్ అన్నారు. గురువారం బోధన్ పోలీస్ స్టేషన్ లో డిజేల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో దేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, దేవి నవరాత్రి ఉత్సవాలలో డీజే లను వాడద్దని సూచించారు. శబ్ద కాలుష్య నియంత్రణ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీజేల యజమానులు లైసెన్సులు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో పట్టణ,రూరల్ సీఐలు వెంకటరమణ, విజయ్ బాబు,రుద్రూర్ సీఐ జయేష్ రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



TIMES OF VARTHA (04-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/4/2024 6:24 AM Page 4

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
04-10-2024


## ఇంటింటి డిజిటల్ సర్వే చేపట్టిన మున్సిపల్ అధికారులు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:
బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు పరిధిలోని ఎన్జీవోఎస్ కాలనీలో గురువారం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టులో భాగంగా డిజిటల్ కార్డు ఇంటింటి సర్వేను మున్సిపల్ అధికారులు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్రెడ్డి, నాయకులు అమీర్ చావుస్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ఆర్డీవో, తహసిల్దార్ ఆధ్వర్యంలో సీతంపేటలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని
రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేసేందుకు కుటుంబ సర్వే నిర్వహణకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా చింతకాని మండలంలోని సీతంపేట గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ గ్రామం లో మొత్తం 400 కుటుంబాలు ఉన్నాయి. సీతంపేట గ్రామం లో ఖమ్మం ఆర్డీవో గణేష్ ,చింతకాని తహసిల్దార్ అనంత రాజు , ఎంపీడీవో రామయ్య , గిర్దావర్లు రఘు, జయ్ కృష్ణ, ఇ ఆర్ డి ఓ కైసర్ ,వివిధ అధికారులు సర్వే నిర్వహించారు. కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ ,మాజీ సర్పంచ్ నారపోగు కొండల్ రావు, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేద వెంకట్రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింహుల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని అంగడి బజార్లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు రాంటెంకి రాజేష్ (20) మృతి చెందాడు. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, జిల్లాలలోని భీమారం మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన రాజేష్ తన స్నేహితుడు నాగరాజుతో కలిసి పనిమీద మంగళవారం తాండూర్ మండలం బోయపల్లి గ్రామానికి వెళ్లి, ఇంటికి తిరిగి వెళ్తున్న క్రమంలో పట్టణంలోని అంగడి బజార్ సర్వీసు రోడ్ లో రాజేష్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఆటో ఢీకొట్టడంతో వెనుక కూర్చున్న రాజేష్ తీవ్ర గాయాల పాలయ్యాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేష్ ను చికిత్స నిమిత్తం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి మంచిర్యాల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు మృతుని తండ్రి పోషం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్
దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గురువారం బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ మహారాజ్ వేద మంత్రోచ్చారణాల నడుమ అమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్, సీఐ వెంకట నారాయణ లు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మహేష్, కార్యదర్శి పవన్, కోశాధికారి శ్యామ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్
అర్హులైన ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు అందజేయడం జరుగుతుందని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందించబోయే ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రాజెక్టులో భాగంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచన మేరకు టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి లతో కలిసి బోధన్ మండలంలోని లంగ్డాపూర్ గ్రామంలో, పట్టణంలోని 25వ వార్డులో చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి, సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, తహసీల్దార్ విఠల్, ఎంపీడిఓ బాల గంగాధర్, ఎంపీఓ మధుకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వరుణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## మానవత్వం పంచుతూ.. కేసుల్ని చేధించుతూ..

# ప్రజల మన్ననలు పొందుతున్న పట్టణ ఎస్ఐ రాజశేఖర్

- పోలీస్ శాఖలోనూ ఉన్నతాధికారుల చేత ప్రశంసలు
- ఆచితూచి అడుగు వేస్తూ.. వ్యసనపరులకు కౌన్సిలింగ్ ఇస్తూ..
- కొత్త కోణంలో విచారణ చేపట్టే ఘనత ఆయన సొంతం
- అన్ని విధాలా సహకరిస్తున్న మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.శశిధర్ రెడ్డి
- జిల్లాలో మందమర్రి పోలీసుల వినూత్న ప్రక్రియ పట్ల వెల్లు వెత్తుతున్న హర్షాతిరేకాలు





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:
ఆయన ఓ పోలీసు అధికారి, వృత్తిపరంగా గురుతర బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వహించడం, అదే సమయంలో మానవతా విలువలకు అండగా నిలవడం ఆయన ప్రవృత్తి. 'కఠినులు ఖాకీ చొక్కాల వారు' అనే అభిప్రాయాల్ని దిగదుడుపు చేస్తూ, అందరి నోట ప్రశంసలు పొందుతున్నారాయన. ఒక అధికారిననే అహానికి పోకుండా సాధారణ, సాటి మనిషిలా నడుచుకుంటూ, కేసుల్ని చేధించుతూ ముందుకెళ్తున్నారు. నేర చరిత వైపు తప్పటడుగులు వేస్తున్న వారిని 'మార్పు బాట'లా కౌన్సిలింగ్ సైతం ఇస్తున్నారంటే ఆయనలో అంతరంగంగా మూర్తీభవించే మానవతా దృక్పథం అలాంటిదన్న మాట. అటు పోలీస్ శాఖ.. ఇటు పట్టణ ప్రజల మన్ననలు అందుకుంటున్న ఆయన ఎవరో కాదు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మందమర్రి పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్. స్థానికంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, 'సౌమ్యుడ'నే ముద్ర వేసుకుంటున్న తరుణంలో ప్రత్యేక కథనం....

### సమర్ధవంతంగా విధులు నిర్వహణ...

మందమర్రి పట్టణ ఎస్ఐ గా రాజశేఖర్ ఈ యేడాది ఫిబ్రవరి 13న బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ లో ప్రొబేషనరీ ఎస్ఐ గా పని చేసి, నెన్నెల, తాండూర్ పోలీస్ స్టేషన్లలో పని చేసి, బదిలీపై పట్టణానికి రావడం జరిగింది. గడిచిన ఎనిమిది నెలల నుండి ఇక్కడ నమోదు అవుతున్న కేసులు, వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటు న్నారు. ముఖ్యంగా పట్టణంలో క్రైం రేట్ తగ్గించేందుకు తన వంతు పాత్ర పోషిస్తున్నారు ఎస్ఐ రాజశేఖర్. ఇటీవలే (సెప్టెంబర్ 9న) పక్కా సమాచారంతో పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో రహస్యంగా పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేశారాయన. కొంత మంది అధికార పార్టీ నాయకులకు పేకాట వ్యవహారంలో ప్రమేయం ఉన్నా, అవేవీ లెక్క చేయకుండా ఏకంగా ఏడుగురిపై కేసు నమోదు చేశారు. పిర్యాదు అందిందంటే చాలు సమగ్ర విచారణ జరిపి, కేసును పటిష్టంగా చేధించేందుకు చొరవ తీసుకుంటున్నారు. మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శశిధర్ రెడ్డి పరస్పర సహకారంతో కేసుల విచారణ బాధ్యతలను నిష్పక్షపాతంగా చేపడుతున్నారు ఎస్ఐ రాజశేఖర్. కేసుల విచారణతో పాటు రోజువారీ బందోబస్తు, శాంతి భద్రతల పరిరక్షణ అంశాన్ని పర్యవేక్షిస్తూనే ఉన్నారాయన.

### మానవత్వం చాటుతూ...

ఖాకీ చొక్కాల వెనక కాఠిన్య హృదయం కాదు కరుణచూపే తత్వం ఉందని కొత్త భాష్యం చెబుతున్నారు పట్టణ ఎస్ఐ రాజశేఖర్. ఇటీవల(సెప్టెంబర్ 8న) పట్టణ శివారులో చోటు చేసుకున్న ఓ విషాదకర ఘటనే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. పట్టణంలోని షిర్కె కాలనీలో నివసించే గాదె శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తూ పాలవాగులో పడి, ప్రాణాలు కోల్పోయాడు. మరుసటి రోజు(సెప్టెంబర్ 8న) మృతదేహం ఘటన స్థలిలోనే లభ్యమైంది. శవాన్ని స్ట్రెచర్ పై వేసుకుని కింద నుంచి పదిహేను మీటర్ల ఎత్తు వరకు పైకి తీసుకొచ్చారు. పట్టడానికి ఎవరూ లేకపోవడంతో ఎస్ఐ రాజశేఖర్ వాగులోకి దిగి మృతదేహాన్ని పైకి తీసుకు రావడం ఆయనలో మానవతా దృక్పథానికిది తార్కాణం. కనీసం 30 మంది కానిస్టేబుళ్లు తన కింద పని చేసే వారున్నా, అవేవీ పట్టింపులు లేకుండా, సాటి మనిషిలా తన మనస్తత్వం చాటుకున్నారాయన. అంతకు ముందు గంజాయి విక్రయించే ఓ మహిళకు సైతం కౌన్సిలింగ్ ఇవ్వడంలోనూ ప్రత్యేక చొరవ తీసుకున్నారు ఎస్ఐ రాజశేఖర్. 'ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు అమ్మా. ఈ వృత్తి మానుకో' అని సూచించిన ఉదాత్త భావాలు గల పోలీస్ అధికారి రాజశేఖర్.

### సాయం చేసే తత్వం ఆయన సొంతం

నిండు మనస్సు ఉన్న ఎస్ఐ రాజశేఖరుడి గూర్చి ఇంకా చెప్పాలనే అనిపిస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే పేదలకు అండగా నిలవడం జన్మతః వంట పట్టించుకున్నారు



ఆయన. ఈ మధ్య కాలంలో అనారోగ్యం కారణంగా మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి కాసింత సాయం అందించారు. సొంతంగా 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందించారు ఎస్ఐ రాజశేఖర్. ఇలా మనస్సుకు హత్తుకునే ఏ అంశాన్ని ఆయన పక్కన పెట్టడం లేదు. సాధ్యమైనంత మేరకు బాధితుల పక్షాన నిలబడాలని పరితపిస్తున్నారు. అనతి కాలంలోనే అన్ని వర్గాల ప్రజలకు చేరువవుతూ, అందరి నోళ్ళలో నానుతున్న పోలీస్ అధికారి రాజశేఖర్. విధుల్లో చేరిన కొన్ని సంవత్సరాల సర్వీస్ లోనే అంచనాలకు భిన్నంగా, అంకిత భావంతో ముందుకు పోతున్న ఆయన సమీప భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అందరి ఆశీస్సులతో పోలీస్ శాఖలో పలువురికి ఆదర్శంగా నిలిచేలా ఎదగాలని కోరుకుంటున్నారు.

### తాజాగా బాలికను అప్పగింత... మరో మారు ప్రజల మన్ననలు

మొన్నటికి మొన్న పట్టణంలో తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రుల చెంతకు చేర్చారు ఎస్ఐ రాజశేఖర్. సాజీదా, రియాజ్ ల కుమార్తె సనా ఫిర్దోష్ సెప్టెంబర్ 30 న ఇంట్లో నుండి బయటకు వెళ్లి, తప్పిపోయింది. దీంతో పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన స్పందించిన ఎస్ఐ 5,6 ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, రంగంలోకి దింపారు. రెండు, మూడు గంటల్లోనే చిన్నారిని తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఈ కేసులో బ్లూ కోర్టు సిబ్బంది సురేందర్, లచ్చు పటేల్, ఉత్తం వెంకటేష్, ఐడీ పార్టీ కానిస్టేబుల్ అజయ్, హోం గార్డ్ దాసరి శ్రావణ్ కుమార్ లు పాల్గొనడం విశేషం.

## హంస సొసైటీలో కొనుగోలు కేంద్రం ప్రారంభం




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్
సాలురా మండలం హుంస సోసైటీ లో సోయాపంట కొనుగోలు కేంద్రాన్ని గురువారం సోసైటీ అధ్యక్షులు మంధర్నా రవి పూజచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కుఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్యదాము ,జిల్లా గ్రంథాలయచైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, నరేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్
తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ వేడుకలు గురువారం బోధన్ పట్టణంతో పాటు సాలురా మండలం హుంస గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తీరొక్కపూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు ప్రదక్షిణలు చేస్తూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడారు. ఈ సంబరాల్లో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ శివారుల్లోని చెరువులల్లో నిమజ్జనం చేశారు.

## కల్దుర్కి గ్రామంలో సొయా కొనుగోలు కేంద్రం ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్
దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పండించిన పంటలను విక్రయించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలోని రైతు వేదిక వద్ద సోసైటీ చైర్మన్ గింజుపల్లి శరత్ ఆధ్వర్యంలో సోయా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి ఆయన చేతుల మీదుగా పూజ చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతులు పండించిన సోయా పంట దళారులకు అమ్మి మోసపోతున్నారని, రైతు శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం సోయా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 4892 రూపాయలు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తాము పండించిన పంటలను విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంకు సంధ్య దాము, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, తహసీల్దార్ విఠల్, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్, రైతులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అవసరం



### నగర మేయర్ దండు నీతూ కిరణ్

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ
నగరంలోని 16, 20 డివిజన్ లలో సుమారు 20 లక్షల మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులకు నగర ఎమ్మెల్యే తో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడు తూ గత కౌన్సిల్ సమావేశంలో విడుదల చేసిన జనరల్ ఫండ్ తో అన్ని డివిజన్ లలో 10లక్షల నిధులతో పనుల ప్రారంభోత్సవానికి కృషి చేస్తునమని అన్నారు. అలాగే నగర అభివృద్ధికి ప్రభుత్వాల సహకారం అవసరమని 14, 15 ఫైనాన్స్ కమిషన్ నిధుల బకాయిల విడుదలకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ప్రత్యేక చొరవ తీసుకోని నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. తేనె సాయిబాబా మందిరం ముందు లైన్ లోని బ్యాంకు కాలనిలో 10 లక్షల జనరల్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను, 16 డివిజన్ దుబ్బ లోని ఎం కే గార్డెన్ ముందు లైన్ లో ముందు లైన్ లో 10 లక్షల జనరల్ నిధులతో సీసీ రోడ్డు సిసి డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు న్యాలం రాజు, పంచరెడ్డి ప్రవళిక, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శన్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ పావని కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (04-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/4/2024 6:24 AM Page 5



## నాంపల్లి కోర్టులో న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ విధుల బహిష్కరణ

**న్యాయాన్ని రక్షించే న్యాయవాదికె రక్షణ కరువైన వేళ**

**తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)




నాంపల్లి కోర్టు న్యాయవాది ఎంఏ ఖలీల్‌పై దాడిని ఖండిస్తూ తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నాంపల్లి కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాది ఎం.ఏ ఖలీల్ పై మాదన్నపేట కు చెందిన పోలీసులు అకారణంగా కొట్టి గాయపరిచిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలం పోలీసులు న్యాయవాదులపై దాడులు ఎక్కువ అవుతున్నాయి వీటిని అరికట్టాలని న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జిల్లా కుమార స్వామి ప్రధాన కార్యదర్శి పర్వీన్, న్యాయ వాదులు భానోత్ ప్రతాప్, జిలకర చంద్రమౌళి, గుగులోత్ రాజారాం,బానోత్ సతీష్, వేల్పుల అనిల్ కుమార్,వజీర్, వంగాల నాగరాజు, బొజ్జ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- రాజకీయంగా ఎదుర్కోలేక అనైతిక రాజకీయాలు చేయడం సబబు కాదు
- సత్తా ఉంటే నాపై పోటీ చేసి గెలువు సత్తాచాటు బెండలాల్ రాజ్?
- లేకపోతే నీ కబ్జాలను వెలుగు లోకి తెస్తా!
- ఆరోపణలో ఉన్న రిజిస్ట్రేషన్ డాకుమెంట్లు నావని నిరూపించకపోతే బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- లేకపోతే తదుపరి చర్యలు తప్పవు
- భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ సవాల్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

33 సంవత్సరాలుగా విధాత కలిగిన భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌గా ప్రజలకు సేవలు అందిస్తున్న తనపై కాంగ్రెస్ పార్టీకి చెందిన బెండలాల్ రాజ్ అనే నాయకుడు తనపై ప్రభుత్వ భూములలో కబ్జాలకు పాల్పడుతున్నట్లు నిరాదరణ ఆరోపణలు మీడియా ముందు చేస్తూ సమస్యలు సృష్టించడం అతని అనైతిక రాజకీయాలకు నిదర్శనమని భువనగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాయ దశరథ గురువారం అతని కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో సుధీర్ గా వివరణ ఇవ్వడమే గాక బెండలాల్ రాజ్ చేసిన ప్రతి ఆరోపణలకు ఆయన నిశితంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెండే లాల్ రాజ్ అనే నాయకుడు 25 వార్డులో నాంపల్లి సునీత అనే మహిళ డాక్యుమెంట్ నెంబర్ 7645/2023 తేది.15/09/2023 న బానుక నరసింహ్మ అనే వ్యక్తి దగ్గర ఇంటి నెంబర్ 3-11-121/ఏ/1 కలిగిన 130 చదరపు గజాల భూమిని కొనుగోలు చేసి గృహ నిర్మాణం కోసం పూనుకుంటే, అట్టి భూమిని తానే కొనుగోలు చేసి కబ్జా చేస్తున్నట్లు సృష్టించి ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియాను స్థలంపై తీసుకొచ్చి నాన్న యాగి చేసి నన్ను అప్రతిష్ట పాలు చేసేందుకు బెండలాల్ రాజ్ ప్రయత్నించారని మున్సిపల్ వైస్ చైర్మన్, బిజెపి యాదాద్రి భువన జిల్లా ఉపాధ్యక్షులు వివరించారు. అంతేగాక 2021లో సాల్వేర్ శ్రీనివాస్, సాల్వేర్ గణేష్ అనేవారలు పోతన రాఘవేందర్ అనే వ్యక్తికి డాక్యుమెంట్ నెంబర్.8410/2021 తేది.09/08/2021 న ఇంటి నెంబర్ 3/11/121/ఏ /1 లో కలిగివున్న 572 చదరపు గజాల ఇంటి స్థలం భూమి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని ఆయన వివరించారు. 572 చదరపు గజాలను 130 చదరపు గజాల ఇంటి స్థలం భూమి నుండి సదరు కొనుగోలుదారుడైన పోత్నాక్ రాఘవేందర్ విక్రయించగా, తదనంతరం అదే స్థలాన్ని నాంపల్లి సునీత కొనుగోలు చేసి గృహ నిర్మాణం పనులను చేపట్టుతుంటే ఓర్వలేక 20 మంది మీడియాను తన వెంట తీసుకొచ్చి అక్రమ నిర్మాణం అంటూ యాగి చేశాడని భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాయ దశరథ ఆరోపించారు.సర్వేనెంబర్ 614, 615, 616లో కలిగి ఉన్న ఇంటి నిర్మాణం ఖాళీగా ఉన్న స్థలంలోనా? లేక తాము



రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ద్వారా కొనుగోలు చేసిన భూమిలో చేపట్టిన నిర్మాణాల డాక్యుమెట్ల వ్యత్యాసం తెలియక వివరించే కాంగ్రెస్ నాయకుడు కళ్ళు ఉన్న కబోదుడని ఆయన విమర్శించారు, దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో తమపై పోటీ చేసి గెలిచి సత్తా నిరూపించుకోవాలని ఆయన సవాలు విసినారు.. తాను మూడు వసంతాలుగా రాజకీయ ప్రజాక్షేత్రంలో ఉండి రెండుసార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా విజయం సాధించడమే గాక తమ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ తన సామర్థ్యం మేరకు ప్రజలకు సేవలు అందిస్తున్నారని తన రాజకీయ జీవితాన్ని విశ్లేషించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు తనపై నిరాధార ఆరోపణలు చేసిన బెండ లాల్ రాజ్ లాగా పేడ్ వర్కర్ అప్పుడప్పుడు తన స్వార్ధ రాజకీయాల కోసం పార్టీలో తిరుగుతూ చలామణి కావడం కాదని,తాను విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ కలిగిన క్రియాశీల రాజకీయ నాయకుడిగా ఎదిగినప్పుడే పార్టీ గుర్తించిడమే గాక ప్రజలు ఆరాధిస్తారని ఆయన గుర్తుచేశారు. తాము ప్రాతినిధ్యం వహించే రాజకీయ పార్టీకి పేరు తెచ్చే విధంగా వ్యవహరించాలి తప్ప అసత్య ఆరోపణలు చేస్తూ అప్రతిష్ట పాలు కాకూడదని ఆయన బెండ లాల్ రాజ్‌కు హితవు పలికారు. అంతేగాక వాస్తవంగా కొనుగోలు చేసిన డాక్యుమెంట్ హొల్డర్లతు ముఖాముఖి బహిరంగ చర్చకు రావాలని లేకపోతే బేశరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. లేకపోతే చట్టపర చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్, యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు మాయ దశరథ హెచ్చరించారు.

# తప్పిదాలకు తావులేకుండా సమగ్రంగా డిజిటల్ కార్డుల సర్వే





కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



కుటుంబ సభ్యుల వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీ కోసం పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని డిచ్పల్లి మండలం సాంపల్లిలో, ఆర్మూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని మున్సిపల్ వార్డు నెంబర్-2 పరిధిలో కొనసాగుతున్న డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యామిలీ డేటా బేస్ ఆధారంగా అధికారులు సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా పొందుపర్చాలని అన్నారు. ఇంటి నెంబరు, చిరునామా, కుటుంబ యజమాని ఎవరు, ఇతర కుటుంబ సభ్యులకు యజమానితో గల సంబంధం వంటి వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత సమయంలోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా నూటికి నూరు శాతం డిజిటల్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాగా, డిజిటల్ కార్డుల పైలెట్ సర్వే కోసం జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి రాంపూర్ గ్రామంతో పాటు ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని వార్డు నెం-2 ను ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బాల్కొండ సెగ్మెంట్లో బాల్కొండ మండలం శ్రీరాంపూర్, భీంగల్ మున్సిపల్ 7 వార్డును, బోధన్ నియోజకవర్గంలో బోధన్ మండలం లంగ్డాపూర్, బోధన్ మున్సిపాలిటీలోని 25వ వార్డును, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి 38, 45వ డివిజన్లను, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో డిచ్పల్లి మండలం సాంపల్లి, నిజామాబాద్ నగరపాలక సంస్థ పరిధిలోని 3వ డివిజన్ ను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి డిజిటల్ సర్వే ప్రక్రియ జరిపిస్తున్నామని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# యూనివర్సిటీ భూములను కబ్జా చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



**యూనివర్సిటీ భూములను కబ్జా చేస్తే ఖబర్దార్**

**పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో మెయిన్ గేట్ వద్ద ధర్నా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిని కాపాడాలని, కబ్జా చేస్తున్న వారిపై, సహకరిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రగతీ శీల ప్రజాసొమ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ గేట్ ముందు పి డి.ఎస్. యూ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయానికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 578 ఎకరాల స్థలానికి కేటాయించడం జరిగిందని, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు 50 ఎకరాల స్థలం కబ్జా చేశారని, విద్యార్థి పోరాటాలతో మరియు జిల్లా కో ర్టులో కేసు వేసి విజయం సాధించడం జరిగిందన్నారు, ప్రస్తుతం యూనివర్సిటీ భూమిని హైకో ర్టులో కేసు వేసి అన్యాయంగా అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ గుప్పిట్లోకి తెచ్చు కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని, హైడ్రా పేరుతో ప్రభుత్వ భూములను ఎలా అయితే స్వాధీన పరుచుకుంటున్నారో యూనివర్సిటీ కి చెందిన ప్రభుత్వ భూమిని కూడా కాపాడాలన్నారు. కబ్జా చేస్తున్న వారిపై, వారికి సహకరిస్తున్న యూనివర్సిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, రవీందర్, శివసాయి, వంశి , రాకేష్, స్రవంతి, రచన, గౌతమి, ప్రియ, రమ్య పాల్గొన్నారు.

# నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమలకు భూమి పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భా గంగా 20, 16వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మే యర్ నీతు కిరణ్ పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా నగరంలోని కంటేశ్వర్ బ్యాంకు కాలనీలో 10-లక్షల రూపాయల నిధు లతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని, 16వ డివిజన్ లో ఎం కె గార్డెన్ సీసీ రోడ్, డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. జనరల్ ఫండ్ కిం ద ప్రతి డివిజన్ కు రూ.10 లక్షలు మంజూరయ్యాయన్నారు. నగర అభివృద్ధికి, సుందరికరణకు తగిన నిధులు విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, గతంలో ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి కూడా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన పనులకై స్పెషల్ ఫండ్ 100 కోట్ల నిధులు మంజూరు చేయాలనీ వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘం బకాయిలు చెల్లించని కారణంగా కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా ఆగిపోయినాయి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయిలను చెల్లించి నగర అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. నగరంలో డివిజన్ కి మరో 10 లక్షలు అభివృద్ధి కార్యక్రమాలకు విడుదల చేయాలనీ మున్సిపల్ శాఖకు, కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 20వ డివిజన్ కార్పోరేటర్ న్యాలం రాజు, 16 వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక బీజేపీ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ సన్మాన సభను విజయవంతం చేయండి



**జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు డి సి సి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాత కలెక్టర్ గ్రౌండ్ (సన్మాన సభ స్థలం) వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ నియమితులవ్వడం ఎంతో ఆనందంగా వుంది అని, రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి నిజామాబాద్ కు వస్తున్న సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు ఘనంగా స్వాగత ర్యాలీ, బహిరంగ సన్మాన సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మానాల మోహన్ రెడ్డి కోరారు. కష్టపడ్డ వారికి పార్టీలో గుర్తింపు వుంటుంది అనడానికి మహేష్ కుమార్ గౌడ్ నిదర్శనమని, కాంగ్రెస్ పార్టీలో గ్రామ స్థాయిలో ఎన్ ఎస్ యు ఐ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన మహేష్ కుమార్ గౌడ్ ఎన్నో పదవులు నిర్వహిస్తూ ఈ రోజు రాష్ట్ర అధ్యక్షులుగా ఎదిగారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నేడు మహేష్ కుమార్ గౌడ్ స్వాగత ర్యాలీలో భాగంగా మధ్యాహ్నం 1 గంటలకు మాధవ్ నగర్ లోని సాయి బాబా ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడి నుంచి బయలుదేరి బోర్గం బ్రిడ్జి వద్ద 1:30 నిమిషాలకు ఓపెన్ టాప్ జీపులో ర్యాలీ ప్రారంభమై పులాంగ్, ఎల్లమ్మ గుట్ట చౌరస్తా మీదుగా మధ్యాహ్నం 3 గంటల వరకు పాత కలెక్టర్ గ్రౌండ్ లోని సభ స్థలానికి ర్యాలీ చేరుకుంటుందన్నారు. అదేవిధంగా సన్మాన సభకు వచ్చిన వారు వారి వాహనాలను నిలిపేందుకు మూడు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు జరిగిందని, సభ పక్కన పాత కలెక్టర్ ఆఫీస్ మైదానం, పాత ఎండిఓ కార్యాలయం, ఎల్లమ్మ గుట్ట చౌరస్తా వద్ద పార్కింగ్ కు స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా రేపు ఘన స్వాగతం ర్యాలీ, బహిరంగ సభకు రావడానికి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చే క్రమంలో చాలా చోట్ల ట్రాఫిక్ ఇబ్బంది వుంటుంది కావున పోలీసు వారు ఎక్కడిక్కడ ట్రాఫిక్ ఇబ్బంది రాకుండా చూడాలని, ప్రజలు కూడా మీకు ఎదురయ్యే ఇబ్బందులకు మమ్ము ముందుగానే మన్నించగలరని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు విక్కీ యాదవ్, వేణు రాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, అశ్రాఫ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (04-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/4/2024 6:24 AM Page 6



# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**

**ఏ దశలోనూ అన్నదాతలు ఇబ్బంది పడకూడదు**

**రైతులను మోసగించేందుకు ప్రయత్నించే వారిపై క్రిమినల్ కేసులు**

**పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా**

**సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు**

**ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు**

**సన్నాలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలి**

**ఈ నెల 9న ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేత**

**గడువు లోపు ధ్రువపత్రాల పరిశీలనను పూర్తి చేయాలని ఆదేశం**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తదితరులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ధాన్యం సేకరణ, ఉపాధ్యాయుల నియామక ప్రక్రియలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తూ, ఏ చిన్న పొరపాటుకు సైతం ఆస్కారం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీ.ఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 60.73 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున పెద్ద ఎత్తున దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 7 వేల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. అవసరమైన పక్షంలో మరిన్ని కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసారి దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2,320, సాధారణ రకానికి రూ. 2,300 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుంది తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సన్న ధాన్యంలో దొడ్డు రకం వడ్లు కలువకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, వేర్వేరు కేంద్రాల ద్వారా వీటిని కొనుగోలు చేయాలని సూచించారు. అదనంగా బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుంచి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్ధవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలకు సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి కోడ్ నెంబర్ కేటాయిస్తూ, ఏ రకం ధాన్యం మిల్లులకు పంపిస్తున్నారన్న వివరాలను ధాన్యం బస్తాలపై రాయాలని అన్నారు. దీనివల్ల రైసుమిల్లులకు కేటాయించిన ధాన్యం నిల్వల్లో ఏవైనా అవకతవకలు జరిగితే, అవి ఏ కొనుగోలు కేంద్రం ద్వారా కేటాయించబడ్డాయన్నది సులువుగా నిర్ధారణ చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. ఎవరైనా రైతును మోసగించేందుకు, నష్టపర్చేందుకు ప్రయత్నిస్తే అలాంటి వారిని ఎంతమాత్రం ఉపేక్షించవద్దని, అవసరమైతే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీ.ఎం స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని వెంట వెంట ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా చొరవ చూపాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. ఏ ఒక్క కొనుగోలు కేంద్రం కూడా అర్ధాంతరంగా మూతబడకుండా, రైతుల నుండి చివరి ధాన్యం గింజను సైతం కొనుగోలు చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని హితవు పలికారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు. వచ్చే జనవరి మాసం నుంచి రాష్ట్ర ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించనున్న దృష్ట్యా, రైతులు సన్న రకాలకు చెందిన వరి ధాన్యం పండించేలా ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం సన్న ధాన్యం సాగుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. కాగా, రాష్ట్రంలో డీఎస్సీ – 2024 ద్వారా 11062 టీచర్ పోస్టులను భర్తీ చేయనున్న నేపథ్యంలో, విజయదశమి పండుగకు ముందే ఈ ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. డీఎస్సీ ద్వారా అర్హత సాధించిన అభ్యర్థులకు మెరిట్ లిస్ట్ ప్రకారం 1 : 3 నిష్పత్తిలో చేపడుతున్న సర్టిఫికెట్ల పరిశీలనను ఈ నెల 5 వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. 25231 మంది అభ్యర్థులకు గాను గురువారం మధ్యాహ్నం నాటికి 9090 మంది అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల వెరిఫికేషన్ పూర్తయ్యిందని, మిగతా అభ్యర్థులకు సంబంధించిన పరిశీలన ప్రక్రియను కూడా గడువులోపు పూర్తి చేయాలని అన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఈ నెల 9న హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో నియామక పత్రాలు అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం రమేష్, డీసీఓ శ్రీనివాస్, మార్కెటింగ్ శాఖ అధికారి గంగూబాయి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దడువాయి యూనియన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార





**దడవాయుల సంక్షేమానికి కృషి**

**ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫీక్ ఖాన్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ శ్రద్ధానంద్ గంజ్ లో గల దడువాయి యూనియన్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం చేత ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు మల్యాల గోవర్ధన్ ప్రమాణం చేయించారు. గౌరవ సలహాదారులుగా మల్యాల గోవర్ధన్, ఎల్ అశోక్ అధ్యక్షులుగా ఎన్ శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా డి. ప్రవీణ్ కోశాధికారిగా ఎస్. ఉమేష్, కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫీక్ ఖాన్ మాట్లాడుతూ ఐఎన్టీయూసీ అనుబంధంగా దడవాయి యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణం చేయడం పట్ల అభినందనలు తెలియజేశారు. గత పాలకవర్గాలు మార్కెట్ యార్డు వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడం వల్ల దడువాయి కార్మికులకు మార్కెట్ యార్డ్ పై ఆధారపడిన కార్మికులకు ఉపాధి కరవైపోయిందని అన్నారు. దడువాయి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తామని తెలియజేశారు. ఐఎన్టియుసి జిల్లా నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ ఐకెపి సెంటర్ల నిర్వహణలో దడ్వాయి కార్మికులకు మార్కెట్ యార్డు ద్వారానే డబ్బులు చెల్లించే విధంగా కృషి చేయాలని, దడువై కార్మికులను స్కిల్ లేబర్లుగా గుర్తించి కనీస వేతనాలను అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దడువాయులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ పిసిసి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై నిజామాబాద్ వస్తున్న సందర్భంగా నాలుగవ తేదీన జరిగే బహిరంగ సభలో మార్కెట్ యార్డు నుండి పెద్ద ఎత్తున కార్మికులు హాజరై స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుమస్తా సంఘం నాయకులు సత్యనారాయణ బాల ఆంజనేయులు, హమాలి యూనియన్ నాయకులు పరశురాం శ్రీహరి, దడువా యూనియన్ సలహాదారులు కే. రాజేంద్రప్రసాద్ ఎం. స్వామి, జి. వి. పవన్, కార్యవర్గ సభ్యులు బసప్ప, పూజారి కృష్ణ, బండారి రాజు, ఆనంద్, శివప్రసాద్, గిల్ల సాయిలు, కొక్కు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పై పోలీసుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా న్యాయవాదులు విధులకు దూరం

**జిల్లా కోర్టు ఎదుట బార్అసోసియేషన్ అందోళన**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ





హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో న్యాయవాది గా ప్రాక్టీస్ చేస్తున్న మహమ్మద్ అబ్దుల్ కలీమ్ పై పోలీసుల భౌతిక దాడి అత్య హేయమైన చర్యగా నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆక్షేపించింది. గురువారం జిల్లాకోర్టు ప్రాంగణంలోని సమావేశపు హాల్ లో నిర్వహించిన బార్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, వి. భాస్కర్, పరుచూరి శ్రీధర్, మద్దెపల్లి శంకర్ మాట్లాడుతూ చట్టప్రకారం విధులు నిర్వహించాల్సిన పోలీసులు చట్ట విరుద్ధంగా వ్యవహరించడం క్షమించరాని నేరాలని వారు స్పష్టంచేశారు. చట్టాలు బలమైన ఆయుధాలని, వాటి ప్రకారమే తప్పు చేసిన, చట్టాన్ని చేతిలోకి తీసుకుని చట్టవిరుద్ధంగా న్యాయవాది పై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన మదన్న పెట్ పోలీసులను అరెస్ట్ చేసి చట్టప్రకారం శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల పై పోలీసుల బౌతిక దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సమాయత్తం కావలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. అనంతరం బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులపై పోలీసుల అరాచకాలు, హింస పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో మహమ్మద్ అబ్దుల్ కలీమ్ పై దాడి చేసిన మదన్నపేట్ పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధ్యులైన పోలీస్ అధికారులను తక్షణమే తక్షణమే సస్పెన్షన్ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదుల వృత్తి ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పోలీసుల చట్టవ్యతిరేకమైన చర్యలకు నిరసనగా గురువారం, శుక్రవారం రెండు రోజులు జిలాకోర్టు ప్రాంగణంలోని కోర్టులలో విధులకు హాజరుకాకుండా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సమావేశం అనంతరం జిల్లాకోర్టు ప్రధాన ద్వారం ముందు నిలబడిన న్యాయవాదులు మదన్నపేట్ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మదన్నపేట్ పోలీసుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీర్ఘకాలిక పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ కార్యాచరణ రూపొందిస్తున్న దని మల్లెపూల జగన్మోహన్ మోహన్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి దొన్పాల్ సురేష్, న్యాయవాదులు మధుసూదన్ రావు, కవిత రెడ్డి, మానిక్ రాజు, ఆశా నారాయణ, పడిగల వెంకటేష్, నగేష్, రవీందర్, నల్ల సుభాష్ రెడ్డి, ఇంతియాజ్, కేశవరావు, ఆయూబ్, విశ్వక్ సేన్ రాజ్, భానుచందర్ తదితరులు పాల్గొన్నార.

# ఎంగిలిపూల బతుకమ్మతో సంబరాలు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



మహిళలు,యువతుల పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ఘనంగా మొదలయ్యాయి. బతుకమ్మ సంబరాల్లో భాగంగా మొదటిరోజు తీరొక్క పూలతో ఉదయమే మహిళలు,యువతులు బతుకమ్మలను పేర్చుకోని సాయంకాలం గ్రామాల్లోని ఆడబిడ్డలంతా పాటలు పాడుకుంటూ గ్రామాల్లో ని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను పెట్టి బతుకమ్మ పాటల చప్పట్లతో దరువు వేశారు. కాలనీకూడళ్లలోను, దేవాలయాల సమీపంలోనూ బతుకమ్మలను ఉంచి ఆటలాడారు. అనంతరం బతుకమ్మలను చెట్లకింద, ఆలయాల ఎదుట, చెరువుల్లో నిమజ్జనం చేసి సత్తుపిండి వాయినాన్ని పంచుకున్నారు. మండలంలో ప్రతిరోజు ఏదోఒక గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు జరుపుతూ ఉంటారు. ఇదిలావుండగా ఎడపల్లి మండల కేంద్రంలో మాత్రం ప్రత్యేకంగా దసరా తర్వాత సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# నిజామాబాద్ టిఎస్ఆర్ టిసి బస్టాండ్లో "స్వచ్ఛత హి సేవా" శ్రమదానం



**స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవలి**

**నిజామాబాద్ డిపో - 1 మేనేజర్ ఆనంద్**

నిజామాబాద్ టిఎస్ఆర్ టిసి బస్టాండ్ లో సీబీసీ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో టిఎస్ఆర్ టిసి బస్టాండ్ లో "స్వచ్ఛత హి సేవా" శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఆనంద్ మాట్లాడుతూ.. "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమాన్ని టిఎస్ఆర్టిసి బస్టాండ్ లో సీబీసీ ఎన్ వైకె ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు. 'స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో ఈ ఏడాది "స్వచ్ఛత హి సేవా" లో భాగంగా పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవలన్నారు. స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవలన్నారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొని స్వచ్ఛత పట్ల అవగాహన కలిగి ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, ఎన్ వై కే కోఆర్డినేటర్ శైలి, బస్ స్టేషన్ మేనేజర్ శివ రాజమ్మ, సిబిసి ఎఫ్ పీఏ రషీద్, టిఎస్ ఆర్ టిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (04-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/4/2024 6:24 AM Page 7



# ఎడపల్లి మండలంలో కొలువుదీరిన దుర్గమాతలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

విజయదశమి సందర్భంగా ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈమేరకు గురువారం మొదటి రోజు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించగా దుర్గమాతలు కొలువుదీరారు. బ్యాండ్ మేళాల మధ్య అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించి మండపాల వద్ద ప్రతిస్థాపించారు.గ్రామాల్లో ప్రత్యేక మండపాలు నిర్మాణం చేస్తూ మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలు చేసారు.దసరా పండుగకు ముందు ప్రతిష్ఠించి శరన్నవరాత్రులలో ప్రత్యే పూజలు చేస్తారు. అనంతరం గ్రామాల్లో శోభయాత్రను ఊరేగింపుగా జరిపి నిమజ్జనం చేస్తారు.ఈ పూజ కార్యక్రమాలన్నీ ఆయా గ్రామాల్లోని మండపాల నిర్వాహకుల ఆద్వర్యంలో కొనసాగుతున్నాయి.

## ఘనంగా ద్వారకనగర్‌లో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం..

### భక్తిశ్రద్ధలకు ఆదర్శం ద్వారక నగర్ -కార్పొరేటర్ రావుల శేషగిరి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు 9 రోజులు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకోవాలని కార్పొరేటర్ రావుల శేషగిరి భక్తులను కోరారు. ప్రకృతిలో భాగమైన బతుకమ్మను భక్తి శ్రద్ధలతో చిన్న, పెద్దలు అందరూ కలిసి ఆడుకుంటామని ప్రెసిడెంట్ హనుమంత రెడ్డి, సెక్రెటరీ శేఖర్ అన్నారు. ప్రపంచంలోనే పూలను గౌరవిస్తూ దాన్ని ఒక బతుకమ్మ ఆకారంగా తీర్చిదిద్ది తొమ్మిది రోజులు పూజలు చేసి గంగమ్మ ఒడికి చేర్చే పండుగనే బతుకమ్మ పండుగ అని, ఓయు జెఏసి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువుఅంజన్న అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణమూర్తి, రాజేష్ రాజు, జైపాల్ రమేష్,రామరాజు, చంద్రయ్య, సురేంద్రబాబు, రామ్మోహన్ , గోవిందరాజు,రాజేష్ రావూరి, అరవింద్, రామరాజు,జానకిరామ్, శ్రీశైలం, కిషన్, శ్యామ్, రవీంద్రనాథ్ ఠాగూర్, సాయిరాజ్, తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి.మాక్లూర్ పోలిస్టేషన్ పరిధి గుత్ప గ్రామానికి చెందిన కల్లెడ ప్రసాద్ 26 సంవత్సరాల యువకుడు, నిజామాబాద్ శుభాస్ నగర్ కాలనిలోని ద్వారాకమయి టిఫిన్ సెంటర్ నందు పనిమనిషిగా పనిచేస్తున్నాడు. గురువారం 03బి10బి2024 నిజామాబాద్ నుండి గుత్ప గ్రామానికి హీరో హొండా షైన్ మోటార్ సైకిల్ పై వెలుచుండగా,మామిడిపల్లి గ్రామ శివారులో హైవే రైడ్డు పై, ఆగిఉన్న లీలాండ్ గూడ్స్ వాహనాన్ని ఢీకొని తీవ్ర గాయలతో మృతి చెందాడు. లీలాండ్ వాహనం హైవే రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు లేకుండా నిలిపిఉంచడముతో, కల్లెడ ప్రసాద్ అనే యువకుడు మృతి చెందడని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, మాక్లూర్ ఎస్ ఐ రాజా శేఖర్ తెలిపారు.

# యదార్థాలు తెలుసుకొండి... సిఎం రేవంత్ రెడ్డి సార్...

### నల్లచెరువు, సున్నం చెరువు, మా నియోజకవర్గం పరిధి లోనివి కావు : ఎమ్మెల్యే కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు నల్లచెరువు, సున్నం చెరువు మీద ఇచ్చిన స్టేట్మెంట్ చూసాము.. అయితే సున్నం చెరువు వద్ద అక్రమ కట్టడాలు కూల్చిన పరిధి కూకట్పల్లి నియోజకవర్గంలోకి రాదు. అది శేర్లింగంపల్లి నియోజకవర్గానికి చెందుతుందనీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. కూకట్పల్లిలోని అన్ని చెరువులు మీద విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోమని 2018 లోనే మొట్టమొదటిగా చెప్పింది నేను... అందుకనే సమాచార హక్కు చట్టం ద్వారా కూకట్పల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించాలని గతంలో చెరువులు పరిస్థితి ఏమిటి? ఎవరి హయాంలో ఎంత వరకు ఆక్రమణలకు గురైంది అన్న వివరాలు కోరడం జరిగింది... మీ చుట్టూ ఉన్న అధికారులు మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. దయచేసి మీకున్న గౌరవాన్ని కాపాడుకుంటారని... యదార్థాలు తెలుసుకోవాలని కోరుకుంటున్నామని ఎమ్మెల్యే కృష్ణారావు సిఎం రేవంత్ రెడ్డికి సలహా ఇచ్చారు. దాదాపు 30, 40 సంవత్సరాల నుంచి అక్కడ నివాసం ఉంటున్న నిరుపేదలు ఇందులో సమిధులవుతున్నారు.. వారికి అన్యాయం జరగకుండా మీరు పూర్తి వివరాలు సేకరించి చెరువులను కాపాడండి.. నిరుపేదలకు మేము ఎప్పుడూ అండగా ఉంటూ వారికి ఏదైనా సమస్య ఉన్న న్యాయపరంగానే ఎదుర్కొంటామని తెలియపరుస్తున్నామని ఎమ్మెల్యే కృష్ణారావు తెలియజేశారు.

## దసరా పండుగ రద్దీ దృష్ట్యా ప్రయాణికులకు టిజిఎస్ ఆర్టీసీ శుభవార్త...

### ప్రత్యేకంగా 6000 బస్సులు, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోండి : డిపో మేనేజర్ డి. హరి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



దసరా పండగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యం కోసం టి.జి.ఎస్.ఆర్టీసీ వారు 6000 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. కూకట్ పల్లి డిపో నుండి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా జగద్గిరిగుట్ట, కూకట్ పల్లి విలేజ్ నుండి వివిధ ప్రాంతాలకు బస్సులను నడుపుచునట్లు కూకట్ పల్లి డిపో మేనేజర్ డి.హరి తెలియజేసారు. దసరా పండుగ రద్దీకి అనుకూలంగా కరీంనగర్, నిజామాబాద్, హనుమకొండ, వరంగల్, మహబూనగర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా రద్దీకి అనుగుణంగా విజయవాడ, రాజమండ్రి, అమలాపురం, కాకినాడ, కర్నూల్, అనంతపురం, ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుస్తాయని ఒక ప్రకటన లో కూకట్ పల్లి డిపో మేనేజర్ డి. హరి తెలిపారు. కావునా ప్రయాణికులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌నీ కలిసిన ఆర్టీఐ కమిటీ

టైమ్స్ఆఫ్ వార్త-హైదరాబాద్ (ఎల్.బి.నగర్):




బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, బీసీ కమిషన్ మెంబర్ తిరుమలగిరి సురేందర్ లను ఖైరతాబాద్ లోని వారి ఆఫీసులో ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు గురువారం కలిసారు. సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీసీ కమిషన్ చైర్మన్ నీ కోరారు. అక్టోబర్ నెల చివరలో నిర్వహించే ఆర్టీఐ ఆవిర్భావ వేడుకలకు, అవగాహన సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో ప్రజలకు, విద్యార్థులకు ఆర్టిఐ అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాలని, దీనికి మీ సహాయ సహకారాలు కావాలని విన్నవించారు. దీనికి ఆయన ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పెట్టడం ప్రజలకు ఆర్టీఐ గురించి వివరించే కార్యక్రమం పెట్టడం చాలా బాగుంటుందని సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ బృందం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజిపడొద్దు.. వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయా నగర్ కాలనీలో పదిహేడు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్, మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, విష్ణు, షౌకత్ అలీ మున్నా, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరవన్నవరాత్రి ఉత్సవాలు...

### ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని సుమిత్రానగర్ శ్రీ కనక దుర్గా అమ్మవారి దేవస్థానం నందు శ్రీ కనకదుర్గాదేవి శరన్నవ రాత్రోత్సవములు లలో భాగంలో నాగదేవత గుడి చైతన్య నగర్ నుండి పట్టు వస్త్రాలు తీసుకొని శ్రీ కనకదుర్గమ్మ మాత కి పట్టు వస్త్రాలు సమర్పించి మొదటిరోజు పూజా కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ కార్యక్రమంలో మన్నె కృష్ణ, నరసయ్య, నరసింహ చారి, కె.ఎల్.ఎన్.రెడ్డి,(వేణు) ,అనిల్ ,నవీన్, అరుణ్, ప్రవీణ్, రంజిత్, చారి, కిరణ్, వెంకటేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 34వ జూనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొన్న తూము వినయ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



34వ జూనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ బాయ్స్ అండ్ గర్ల్స్ 24, తెలంగాణ త్రోబల్ అసోసియేషన్ అధ్యక్షులు నవీన్ యాదవ్, ఫౌండర్ సెక్రెటరీ జగన్ మోహన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిరణ్ చారి, ట్రెజరర్ కొాము వెంకట్, భగత్ లాల్ ఇంటర్నేషనల్ హ్యాండ్ బాల్ ప్లేయర్ ఆధ్వర్యంలో, త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండ్ స్పోర్ట్స్ అతారిటి ఆఫ్ తెలంగాణ వారి నేతృత్వంలో, అక్టోబర్ 3వ తారీకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ గ్రౌండ్స్, సైఫాబాద్, చింతలబస్తీ, రామ్ లీలా గ్రౌండ్స్ హైదరాబాద్ లో జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హైదరాబాద్ కంటెస్టెడ్ ఎంపీ కాంగ్రెస్ సీనియర్ లీడర్ ఫిరోస్ ఖాన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ మాట్లాడుతూ ఈ క్రీడని ఎక్కువగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా లో ఆడేవారు అని, మన భారతదేశంలో కూడా ఈ క్రీడ నీ ఆడడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ 34వ జూనియర్ నేషనల్ త్రూబాల్ ఛాంపియన్ బాయ్స్ అండ్ గర్ల్స్ అండర్ 24లో విజయాలను సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ వారి నైపుణ్యాని కొనియాడుతూ, ఇందులో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులను అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, సంతోష్ కుమార్, పుప్పాల వివేక్, అవినాష్, మనీష్, బాబు టింకు, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో 161 అడుగుల ఎత్తులో ఆలయ శిఖరం

అయోధ్యలోని రామాలయానికి చెందిన 161 అడుగుల ఎత్తయిన శిఖర నిర్మాణం గురువారం ప్రారంభమైంది. నాలుగు నెలల్లో ఆలయ శిఖర నిర్మాణం పూర్తవుతుందని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రామాలయ శిఖర నిర్మాణం ప్రారంభం కావడంతో ఆలయ ప్రాంగణంలో ఏడుగురు రుషులకు చెందిన సప్త ఆలయాల నిర్మాణం కూడా ఊపందుకున్నట్లు మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న నాలుగు నెలల్లో ఈ సప్త ఆలయాల నిర్మాణం కూడా పూర్తయ్యే అవకాశం ఉందని ఆయన చెప్పారు. రామాలయ నిర్మాణంలో వేగాన్ని పెంచడం, కార్మికుల కొరత ఉన్న పక్షంలో వారి సంఖ్యను పెంచడం, సాంకేతిక బృందాన్ని ఎలా బలోపేతం చేయడం తదితర అంశాలను చర్చించేందుకు మూడు రోజుల సమీక్షా సమావేశం గురువారం నాడిక్కడ ప్రారంభమైనట్లు మిశ్రా చెప్పారు. సమావేశంలో పాల్గొనేందుకు మిశ్రా గురువారం ఉదయం అయోధ్య చేరుకున్నారు. కాగా..అయోధ్యలో రామాలయంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఈ ఏడాది జనవరి 22న ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో జరిగింది.

## నర్సింగ్‌హోంలో డాక్టరు దారుణ హత్య

దేశ రాజధాని ఢిల్లీలో తెల్లవారుజామున ఓ డాక్టరును నర్సింగ్‌హోంలోనే ఓ వ్యక్తి తుపాకీతో కాల్చిచంపాడు. ఈ ఘటన స్థానిక కాళింది కుంజ్ ప్రాంతంలో జరిగింది. నిందితుడు బాలుడు అని తరువాతి దర్యాప్తులో వెల్లడైంది. చికిత్స కోసం వచ్చిన వ్యక్తి యునానీ డాక్టరు అయిన జావెద్ అక్తర్‌పై దగ్గరి నుంచే కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. తలకు గాయం కావడంతో కుర్చీలోనే డాక్టరు అచేతనంగా పడి ఉండగా గుర్తించారు. ఈ ఘటనలో ఇద్దరు బాలుల పాత్ర ఉందని ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. ఆసుపత్రిలో కాల్పుల చప్పుళ్లతో కలవరం చెలరేగింది. జరిగిన ఘటన గురించి అక్కడి సిసిటీవీ ఫుటేజ్‌లోని దృశ్యాల ద్వారా ఆరా తీసేందుకు యత్నిస్తున్నట్లు పోలీసు అధికారి ఒకరు వివరించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
04-10-2024


## కులవివక్షకు స్వస్తి పలకాలి

మొదటి పేజీ తరువాయి)..



ఆధారంగా పనిని వేరు చేసే, కేటాయించే పద్ధతులను రద్దు చేయాలని తెలిపింది.ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఖైదీలను కులం ఆధారంగా విభజించటం, కులాన్ని బట్టి పని పంపిణీ, వారికి వేర్వేరు వార్డుల కేటాయింపు పద్ధతిని తప్పుబట్టింది. అలాంటి పద్ధతులను తొలగించటానికి జైలు ప్రొటోకాల్‌లో తక్షణ మార్పులను తప్పనిసరి చేస్తూ న్యాయస్థానం రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఖైదీల పట్ల అసమానంగా ప్రవర్తించటానికి కులాన్ని కులాన్ని సమర్థించలేమని కోర్టు నొక్కి చెప్పింది. ఖైదీలందరికీ వారి కులాలతో సంబంధం లేకుండా, జైలు వ్యవస్థలో సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలని ఆదేశించింది. మురుగు కాలువలు, ట్యాంకులు శుభ్రపర్చటం వంటి ప్రమాదకర పనులు చేయటానికి కొంత మంది ఖైదీలను వారి కులం కారణంగా అప్పగించటం అమానవీయం, అన్యాయమని వివరించింది. ఈ తీరును న్యాయస్థానం ఖండించింది. ఇలాంటి వివక్షాపూరిత పద్ధతులను కొనసాగించే రాష్ట్ర జైలు మాన్యువల్స్‌ను మూడు నెలల్లోగా సవరించాలని ధర్మాసనం తన ఉత్తర్వుల్లో పేర్కొన్నది. కులం ఆధారంగా స్వీపర్లను ఎంపిక చేయటం, శుభ్రపరిచే విధులను కేటాయించటాన్ని కూడా కోర్టు నిషేధించింది. ఇది వాస్తవ సమానత్వ ఉల్లంఘన అని వివరించింది. కాగా, జైళ్లలో కుల ఆధారిత వివక్షను పరిష్కరించటానికి పోలీసులు, జైలు అధికారులు చురుకుగా పని చేయాలనీ, ఇప్పటికే ఉన్న అసమానతలను సరిదిద్దటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది.

## దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా రా!



మొదటి పేజీ తరువాయి)..

మూసీ ప్రక్షాళనకు, చెరువులు బాగుచేయటానికి తాము వ్యతిరేకం కాదన్నారు. మూసీ ప్రక్షాళనకు ఎంత ఖర్చవుతుందో, ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పాలని ఈటల డిమాండ్ చేశారు.

## పేదల ఇళ్ల జోలికొస్తే సర్కారు కూలుతుంది..



మొదటి పేజీ తరువాయి)..

ఇప్పుడు పేదల ఇళ్లలో విద్యార్థుల్లేరా? ఎక్కడెక్కడో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లకు వారిని తరలిస్తే వారి చదువేం కావాలి? ఎందుకీ ద్వంద్వ నీతి?" అని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేతులెత్తేసిన కాంగ్రెస్.. ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో ఆర్థిక సంక్షోభం నెలకొనడంతో రాష్ట్రంలో ఆర్‌జీ ట్యాక్స్, ఆర్‌ఆర్ ట్యాక్స్ పేరిట దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు.

## రూ.500 బోనస్..

మొదటి పేజీ తరువాయి)..

నిల్వలు పక్కన పెడితే 91 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా వేశామన్నారు. అందులో 44 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలు ఉంటాయని చెప్పారు. గతంలో వరుసగా బకాయిపడిన డిఫాల్టర్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపుల చేయొద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇతర రైస్ మిల్లర్ల నుంచి బ్యాంకు గ్యారెంటీ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని సూచించారు.



# ప్రజా పాలన దిశగా సీఎం రేవంత్ సర్కార్

### యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుల్ల యాకాంతం

**టైమ్స్‌ఆఫ్ వార్త-వర్ధన్నపేట:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన దిశగా అడుగులు వేస్తుందని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుల్ల యాకాంతం తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైడ్రా పనితీరుపై అధికారంలో ఉన్నప్పుడు ఒకలా అధికారం కోల్పోయాక మరో విధంగా మాట్లాడటం బిఆర్ఎస్ పార్టీకి తగదన్నారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ అధికారంలో ఉండగా హైదరాబాదులోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని పలు సందర్భంలో మాట్లాడారని గుర్తు చేశారు. తీరా అధికారం కోల్పోయాక కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో హైదరాబాద్ లోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటే ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని యాకాంతం హెచ్చరించారు. అక్రమ



కట్టడాలకు అనుమతులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడిన కెసిఆర్ సర్కారును ప్రజలు గద్దె దించినా, బుద్ధి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు తీసుకుంటే తప్పేంది అని ప్రశ్నించారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో హైదరాబాద్ ప్రజలు వరదలతో ప్రాణాలు కోల్పోతుంటే చూస్తూ కూర్చున్న మాజీ సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు. హైదరాబాదులోని ప్రజలకు ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు హైడ్రా పని చేస్తుందని పేర్కొన్నారు. చెరువులను కుంటలను కబ్జా చేసి, అక్రమ కట్టడాలను నిర్మించి, ప్రకృతికి విరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రజాపాలన దిశగా సీఎం రేవంత్ రెడ్డి పలు సంస్కరణలను ప్రవేశపెడుతున్న తరుణంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం మానుకోవాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ వరదల సమయంలో హైదరాబాద్ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తు తరానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గాన్ని గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని యాకాంతం తెలిపారు.

# రెండు రైతు సంక్షేమ పథకాలకు రూ.లక్ష కోట్లు

**న్యూఢిల్లీ :** ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యెజన (పిఎంఆర్‌కెవివై) కృషోన్నతి యోజన(కెవై)లకు కేంద్ర మంత్రి మండలి గురువారం ఆ మోదం తెలిపింది. రైతుల ఆదాయం పెంపుదల దిశలో ఈ రెండు పథకాలు కీలకం అయ్యాయి. దేశంలో వ్యవసాయ స్వయం సమృద్ధి స్థిరీకరణ, ఆహార భద్రతకు ఉద్దేశించిన ఈ రెండు పథకాల కు రూ. 1 లక్ష కోట్లకు పైగా వ్యయ అంచనాలు వేశారు. ఈ రెండు పథకాల అమలుకు మొత్తం వ్యయం రూ 1,01,321.61 కోట్లు అవుతుంది. ఇక వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిధిలోని పలు స్కీమ్‌లను ఏకీకృత పథకం పరిధిలోకి తీసుకువ చ్చి, వీటిని హేతుబద్ధీకరించే నిర్ణయానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపిందని అధికార వర్గాలు ప్రకటించాయి. దసరా , దీపావళి పర్వదినాల నే పథ్యంలో రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్ నిర్ణయానికి కూడా కేబినెట్ సమ్మతి తెలిపింది. ఉత్పాదన ఆధారిత బోనస్‌గా దీనిని 11.72 ల క్షల మంది ఉద్యోగులకు అందుతుంది. దీనికి రూ.2028.57కోట్ల వ్యయం అవుతుంది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం వివరాలను ఆ తరువాత కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. బోనస్‌ను రైల్వేలోని వివిధ కేటగిరిల ఉద్యోగులు అంటే ట్రాక్ నిర్వాహకులు, లోకో పైలట్లు, గార్డు, స్టేషన్ మాస్టర్స్, సూపర్‌వైజర్లు, టెక్నిషియన్స్, హెల్పర్స్, పాయింట్స్‌మెన్, మినిస్టిరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ ఎక్స్‌సి స్టాఫ్‌నకు అందుతుందని అధికారిక ప్రకటన వెలువరించారు. సాధారణంగా రైల్వేలో ప్రతి ఏటా ఉత్పాదక ఆధారిత బోనస్‌ను ఉద్యోగులకు ప్రకటిస్తూ వస్తున్నారు. ఉద్యోగుల పనితీరు మెరుగుదలలో ప్రోత్సాహకంగా ఈ చర్య దోహదపడుతుందని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడీ బోనస్ ప్రకటన వెలువడింది. ఇక రాబోయే ఆరేండ్లలో వంటనూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు కీలక పథకం



నిర్ణయం తీసుకున్నారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్, ఎడిబుల్ ఆయిల్ సీడ్స్ పథకం పరిధిలో రూ 10, 103 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. వంటనూనెల దిగుతులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి దిశలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

### మరో ఐదు భాషలకు ప్రాచీన భాషల హెూదా

కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలలో మరో ఐదు ప్రాంతీయ భాషలకు ప్రాచీన భాషల హెూదా కల్పన కూడా కీలకం అయింది. మరాఠీ, బెంగాలీ, పాళి, ప్రకృతి, అస్సామీ భాషలను ఈ హెూదాలోకి తీసుకువస్తున్నట్లు సమాచార ప్రసారాల మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. ఇప్పటికే దేశంలో తమిళం, తెలుగు , సంస్కృతం, కన్నడం, మలయాళం, ఒరియాలకు ఈ విశిష్ట ముద్ర ఉంది. ఇప్పుడు కొత్తగా ఐదు భాషలు ఈ జాబితాలో చేరడంతో వీటి సంఖ్య ఇప్పుడు 11 కు చేరిందని మంత్రి తెలిపారు.

## జానీ మాస్టర్‌కు మధ్యంతర బెయిల్



అత్యాచార ఆరోపణలపై అరెస్టయిన టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ బాషా అలియాస్ జానీ మాస్టర్‌కు రంగారెడ్డి కోర్టు గురువారం మధ్యంతరబెయిల్ జారీ చేసింది. ఐదు రోజులు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. చంచల్‌గూడ జైలులో ఉన్న జానీ మాస్టర్ నేషనల్ అవార్డు తీసుకోవడం కోసం ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రంగారెడ్డి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ మంజూరు అయిన నేపథ్యంలో 6న జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా.. అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న జానీ మాస్టర్‌ను గత నెలలో నార్సింగి పోలీసులు అరెస్ట్ చేసన విషయం తెలిసిందే. గోవాలో జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గా ల వాదనలూ విన్న న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో ప్రస్తుతం చంచల్‌గూడ్ జైలులో ఉన్నారు.

## కశ్మీరులో 3వ దశ పోలింగ్ 69.69 శాతం

జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికల మూడవ దశ పోలింగ్‌లో 69.69 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, వీరిలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే అధికమని ఎన్నికల కమిషన్ గురువారం తెలిపింది. లోక్‌సభ ఎన్నికలలో 58.58 శాతం పోలింగ్ నమోదు కాగా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మొత్తమ్మీద 63.88 శాతం పోలింగ్ నమోదైందని ఇసి వెల్లడించింది. అక్టోబర్ 1న 40 స్థానాలకు జరిగిన మూడవ దశ పోలింగ్‌లో పాల్గొన్న పురుష ఓటర్ల శాతం 69.37 కాగా మహిళా ఓటర్లు 70.02 శాతం ఉన్నట్లు ఇసి తెలిపింది. తృతీయ జెండర్ విభాగానికి చెందిన ఓటర్లలో 44 శాతం మంది ఓటు వేశారని ఇసి పేర్కొంది.

## హర్యానాలో ఆప్‌కు ఎదురుదెబ్బ




మరో రెండు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న హర్యానాలో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆప్‌కు చెందిన నీలోఖేరీ(రిజర్వ్) నియోజకవర్గం అభ్యర్థి అమర్ సింగ్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఈ సందర్భంగా అమర్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ రైతులు, మహిళలు, దళితులు, మైనారిటీలకు తీరని అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఎదుర్కోగల సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని చెప్పారు. పంజాబ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన ప్రతాప్ సింగ్ బజ్వా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అమర్ సింగ్ తాను బేషరతుగా కాంగ్రెస్ పార్టీలో చేరానని, నీలోఖేరి(రిజర్వ్) స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధరంపాల్ గోండర్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నానని చెప్పారు. నీలోఖేరీలోని సిక్కు ప్రజలలో ధరంపాల్‌కు మంచి పలుకుబడి ఉందని ఆయన తెలిపారు. హర్యానాలో కాంగ్రెస్, బిజెపి మధ్య ముఖాముఖీ పోరు నడుస్తోందని, నీలోఖేరీలో కూడా అదే పరిస్థితి ఉందని ఆయన చెప్పారు. కాగా..ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షమైన ఆప్ హర్యానాలో సొంతంగా పోటీ చేస్తోంది. గత నెల ఎన్నికల పొత్తు కోసం కాంగ్రెస్, ఆప్ మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066